నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
మంగళవారం 22 ఏప్రిల్ 2025 - పేజీలు 8







- భూములు ఇచ్చేందుకు రైతులు సుముఖత
- త్వరలో సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం
- సన్నాహాలు చేస్తున్న సిఆర్‌డిఏ
- టెండర్లు పిలిచేందుకు ఏర్పాట్లు
- భూములిచ్చేందుకు రైతులు సుముఖత వ్యక్తం చేస్తున్నారు
- మిగిలిపోయిన సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి భూములిచ్చేందుకు ముందుకొచ్చిన రైతులు - త్వరలో టెండర్లు పిలవనున్న సీఆర్‌డీఏ

# సీడ్ యాక్సెస్ రోడ్డుకు లైన్ క్లియర్..!

అమరావతి రాజధానిలో సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో సిఆర్‌డిఏ అధికారులు పనులకు టెండర్లు పిలిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూములను ఇచ్చేందుకు రైతులు కూడా సుముఖత వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారుల అనుసంధానంలో మిగిలిన భాగాన్ని పూర్తి చేస్తారు. మంతెన సత్యనారాయణ రాజు ఆశ్రమం నుండి. ప్రకాశం బ్యారేజీ వరకు 4 కిమీ పొడవులో రోడ్డు భాగాన్ని పూర్తిచేసేందుకు భూములు సేకరించే పనిలో అధికారులు ఉన్నారు. రెండో దశలో ప్రకాశం బ్యారేజీ గుంటూరు లిమిట్స్ నుండి కనకదుర్గమ్మ వారధి వరకు ఉన్న మూడు కిలోమీటర్లు కూడా పూర్తి చేయాలని అధికారులు సంకల్పించారు. ఇందుకు రైతుల నుంచి 69 ఎకరా భూమిని సేకరించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఇప్పటికే ఈ ప్రాంత రైతులతో సిఆర్డిఏ అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు. అమరావతి రాజధాని పరిధిలో ఉన్న పది రోడ్లను సీడ్ యాక్సెస్ రోడ్లకు కలపడం వల్ల అన్ని ప్రాంతాల నుంచి త్వరితగతిన వెలగపూడి రాజధాని ప్రాంతానికి చేరుకోవచ్చని సి ఆర్ డి ఏ అధికారులు చెబుతున్నారు. కృష్ణ కరకట్టకు సమాంతరంగా రాజధాని ప్రాంతంలోని దొండపాడు నుండి కనకదుర్గమ్మ వారధి వరకు సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మిస్తారు. 2014-19. మధ్యలో తెదేపా ప్రభుత్వ హయాంలోనే ఈ రోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సి ఆర్ డి ఏ ఆమోదించింది. సుమారు 18 కిలోమీటర్ల పొడవులో ఈ రోడ్డు ఉంటుంది..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

రాజధాని అమరావతిలో ప్రధాన అనుసంధాన రహదారి (సీడ్ యాక్సెస్ రోడ్డు)లో మిగిలిపోయిన భాగాన్ని పూర్తి చేసేందుకు సీఆర్‌డీఏ సన్నాహాలు చేస్తోంది. మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం సమీపం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు 4 కి.మీ. పొడవైన భాగాన్ని పూర్తి చేసేందుకు భూసమీకరణలో భూములిచ్చేందుకు అక్కడి రైతులు ముందుకొచ్చారు. రైతుల నుంచి 69 ఎకరాలు తీసుకోవాల్సి ఉండగా ఇందులో 20 ఎకరాలు మాత్రమే పెండింగ్ ఉన్నట్లు సమాచారం. త్వరలోనే ఆ ప్రక్రియ పూర్తి చేసి, సీఆర్‌డీఏ టెండర్లు పిలవనుంది. రెండో దశలో ప్రకాశం బ్యారేజీ నుంచి కనకదుర్గమ్మ వారధి వరకు 3.08 కి.మీ. పొడవున రహదారి నిర్మించేందుకు డీపీఆర్ సిద్ధం చేస్తోంది.

**జాతీయ రహదారితో అనుసంధానం :** కృష్ణా కరకట్టకు సమాంతరంగా రాజధానిలోని దొండపాడు నుంచి కనకదుర్గమ్మ వారధి వరకు సీడ్‌యాక్సెస్ రోడ్డు నిర్మిస్తున్నారు. 2014-19 మధ్య టీడీపీ హయాంలో దొండపాడు నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు 18.270 కి.మీ. రహదారిని ఒక ప్యాకేజీగా, అలాగే ప్రకాశం బ్యారేజీ నుంచి కనకదుర్గమ్మ వారధి సమీపంలో మిగతా 3వ పేజీలో





# శంకర్ విలాస్‌లో ఆర్‌యూబీ నిర్మాణం సాంకేతికంగా సాధ్యం కాదు

- రోడ్డు విస్తరణలో నష్టపోయిన 21 మందికి రూ. 71 లక్షలు అందజేత
- కొందరు కావాలనే లేనిపోని అపోహలను సృష్టిస్తున్నారు
- కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్
- 6 నెలల్లోనే అన్ని అనుమతులు తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్

నగరంలో శంకర్ విలాస్ వద్ద ఆర్వోబీని అత్యుత్తమ డిజైన్లతో అందరికీ ఆమోదయోగ్యంగా అతి తక్కువ కాలంలోనే ఖచ్చితంగా నిర్మాణం చేపట్టనున్నామని, అనవసర అపోహాలకు గురి కాకుండా ప్రజలు సహకరించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశమందిరంలో శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణ ప్రభావిత భవనాల యజమానులకు నిర్మాణ పరిహారం అందించే కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ , జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ ఇన్ చార్జి మేయరు షేక్ సజీలా, శాసనసభ్యులు నసీర్ అహ్మద్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, మిగతా 3వ పేజీలో

# హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ తప్పనిసరి

- వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్
- యాత్రికులకు భోజన వసతి ఏర్పాటు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

హజ్ యాత్రికుల కోసం కూటమి ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరులోని స్టార్ కన్వెన్షన్ లో జిల్లా స్థాయిలో హజ్ యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ మిగతా 3వ పేజీలో



## ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌ని కలిసిన అరండల్ పేట సిఐ ఆరోగ్య రాజు



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** అరండల్ పేట సీఐగా బాధ్యతలు చేపట్టిన ఆరోగ్య రాజు గుంటూరు పార్లమెంట్ సభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్ ని మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ నగరంలోని అరండల్ పేట పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. అదే విధంగా గుంటూరు పార్లమెంట్ సభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్ కి పుష్పగుచ్చం అందజేసి సిఐ ఆరోగ్య రాజు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యువజన పనులు 25 వరకు పరిశీలన

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జరుగుచున్న ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పనులను తనిఖీ చేయు నిమిత్తం నేషనల్ రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవెలప్మెంట్ ఏజెన్సీకు చెందిన నేషనల్ క్వాలిటీ మానిట బినయ్ కుమార్ సిన్హా తేదీ.21-04-2025 నుండి 25-04-2025 వరకు క్షేత్ర స్థాయిలో పర్యటించనున్నారని పంచాయతీ రాజ్ ఈఈ జి.బ్రహ్మయ్య నేడొక ప్రకటనలో తెలియజేశారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా మంజూరు కాబడిన పనులను తనఖీ చేయు నిమిత్తం వచ్చిన శ్రీ బినయ్ కుమార్ సిన్హా గుంటూరు గీత రెసిడెన్సీ(రూమ్.నెం.201)లో బస చేశారని వారి మొబైల్ నెం.9430320975 గా ఉన్నదని తెలియజేశారు. శ్రీ బినయ్ కుమార్ సింహా తేది.21-04-2025న ఉదయం 9.00 గంటలకు గుంటూరు నుండి బయలుదేరి నంబూరు-పెదవడ్లపూడి ఆర్అండ్బి రోడ్డును, పెదవడ్లపూడి నుండి కాజా-చిలువురూ రోడ్డు, చిలువురూ నుండి కొల్లిపర, చిలువురూ వయా కొల్లిపర(విజయవాడ-రేపల్లె కరకట్ట రోడ్డు)ను తనిఖీ చేసి సాయంత్రం 5.30 గంటలకు గుంటూరు చేరుకుంటారు. తేదీ.22-04-2025న ఉ.9-00 గంటలకు గుంటూరు నుండి బయలుదేరి వట్టిచెరుకూరు, లెమల్లెపాడు, అక్కడ నుండి కాకుమానులో బాపట్ల-పెదనందిపాడు ఆర్%డ%బి రోడ్ తనిఖీ చేసి సాయంత్రం 6.00 గంటలకు గుంటూరు చేరుకుంటారు. తేది.23-04-2025న ఉ.9-00 గంటలకు గుంటూరు నుండి బయలుదేరి మామిళ్ళపల్లి(గ్రా) వియా కట్టెంపూడి జిబిసిఆర్బి రోడ్ ను తనిఖీ చేసి పొన్నూరు చేరుకొని తిరిగి సా.4.00 గంటలకు గుంటూరు చేరుకుంటారు. తేది.24-04-2025న ఉ.10-00 గంటలకు గుంటూరు నుండి బయలుదేరి నారాకోడూరు, లెమల్లెపాడులో పూర్తయిన పనులను పరిశీలించి సా.4-00 గంటలకు గుంటూరు చేరుకుంటారు. తేది.25-04-2025న ఉ.9-00 గంటలకు గుంటూరు నుండి బయలుదేరి ఫిరంగిపురంలో గుంటూరు-నరసరావుపేట ఆర్&బి రోడ్ మేడికొండూరు వియా వేమవరం,113-తాళ్ళూరు పనుల పురోగతిని పరిశీలించి మ.3-00 గంటలకు గుంటూరు చేరుకుంటారని పంచాయతీ రాజ్ ఈఈ జి.బ్రహ్మయ్య ఆ ప్రకటనలో తెలియజేశారు.

## అరండల్ పేట సీఐగా ఆరోగ్యరాజు బాధ్యతలు



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** అరండల్ పేట సీఐగా ఆరోగ్యరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పని చేసిన వీరాస్వామిని ఉన్నతాధికారులు విధుల నుంచి తప్పించారు. ఎంతో కీలకమైన ఠాణా కావడంతో వెంటనే సీఐగా ఆరోగ్యరాజును నియమించారు. 2009 ఎస్ఐ బ్యాచ్ కు చెందిన ఆయన సంతనూతలపాడు, అర్ధవీడు, పొన్నలూరు, చేబ్రోలు, పెదకాకాని, 2024లో పదోన్నతు లభించి అరండల్ పేట నల్లపాడు ఠాణాల్లో సీఐగా పని చేశారు. అనంతరం ఐజీ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యరాజు మాట్లాడుతూ శాంతి భద్రతలకు ప్రాధాన్యం ఇస్తానని,నేరాల కట్టడికి కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటామన్నారు. రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపుతామని, పాత నేర స్థులపై నిఘా ఉంచుతామని పేర్కొన్నారు.

## ఘనంగా పదహారు రోజుల పండగ



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని చెన్నాయ పాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ నవమి జరిగి పదహారు రోజుల అయిన సందర్భంగా సోమవారం సీతాసమేతుడైన శ్రీరామచంద్ర మూర్తికి ప్రత్యేకంగా పూజ కార్యక్రమాలు అలయ పూజారి జానపాటి సీతారామశర్మ ఘనంగా నిర్వహించారు. భక్తులకు పానకం వడపప్పు తీర్థప్రసాదాలు అందజేశారు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వేసవిలో కిషోర్ బాలికలకు ప్రత్యేక క్యాలెండర్ ఏర్పాటు




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రిన్సిపల్ సెక్రెటరీ, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, డైరెక్టర్, మహిళాభివృద్ధి , సోమవారం ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. . 21 -04-2025 న వేసవి సెలవులు సందర్భంగా కిశోరి బాలలకు ప్రత్యేకమైన కాలెండర్ ను రూపొందించి, కిశోరి వికాసం కార్యక్రమము పై అవహాహన కల్పిస్తారు. ఈ మేరకు కొన్ని కార్యక్రమాలను ని గుంటూరు, పల్నాడు, బాపట్ల ప్రకాశం జిల్లాలలోని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సి.డి.పి.ఓ . లకు, నోడల్ ఆఫీసర్ల కు, జిల్లా బాలల పరిరక్షణాధికారులకు, వైద్య, ఆరోగ్య శాఖ నందలి నోడల్ పర్సన్లకు, సెర్ప్ నందలి నోడల్ పర్సన్లకు, గ్రామ, వార్డు సచివాలయాల నందలి నోడల్ పర్సన్లకు ప్రాంతీయ వర్క్ షాప్ ను సహకారముతో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారి, గుంటూరు లో జిల్లా పరిషత్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ ప్రాంతీయ వర్క్ షాప్ నందు కిశోరి వికాసం కార్యక్రమము కొరకు ప్రత్యేకముగా రూపొందించిన కాలెండర్ ప్రకారము 02-05-2025 నుండి 10-06-2025 వరకు కిశోరి బాలకలకు వేసవి సెలవు లలో నిర్వహించవలసిన అవగాహనా కార్యక్రమాల గురించి కుమారి మేరీ జోన్స్, టీం సభ్యులు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించడమైనది. ఈ కార్యక్రమములో బాల్య వివాహములు, ఋతు క్రమ పరి శుభ్రత, బాలల హక్కులు, పోషణ మరియు ఆరోగ్యము, లింగ సమానత్వము, విద్య యొక్క ఆవశ్యకత, నైపుణ్యాభివృద్ధి ఉపాధి అవకాశాలు మొదలగు అంశముల గురించి చర్చించడమైనది. కిశోరి వికాసం కార్యక్రమము పై గ్రామ స్థాయిలో నిర్వహించవలసిన కార్యక్రమాల ప్రణాళిక పై జిల్లాల వారీగా కార్యాచరణ నివేదికను రూపొందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎం. శిరీష, జాయింట్ డైరెక్టర్, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, బి. మనోరంజని, జాయింట్ డైరెక్టర్, మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ, శ్రీమతి ఎస్. జయ లక్ష్మి, ప్రాంతీయ ఉప సంచాలకులు, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, కె.వి.వి. ఎస్. విజయ లక్ష్మి, జిల్లా స్త్రీ , శిశు సంక్షేమ , సాధికారత అధికారి, గుంటూరు, విజయ లక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, కె. కమల్ కుమార్, ప్రోగ్రామ్ మేనేజర్ కుమారి నాగ మల్లేశ్వరి, ప్రోగ్రామ్ మేనేజర్ తదితరులు హాజరయ్యారు..

# విద్యార్థులకు పూర్వ విద్యార్థులు ఘనస్వాగతం

**నూజెండ్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారిణి మరియు మండల విద్యాశాఖాధికారుల సూచనల మేరకు 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించి నూతన అడ్మిషన్స్ చేపట్టడం జరిగింది. నూతనంగా అడ్మిట్ అయిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను, గ్రామంలోని అంగన్వాడీ టీచర్ ను సోమవారం పాఠశాలకు ఆహ్వానించారు. పాఠశాలలో పండుగ వాతావరణం తెచ్చారు. నూతనంగా చేరిన విద్యార్థులకు పూర్వ విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. తల్లిదండ్రులకు పాఠశాలకు వచ్చిన గ్రామస్తులకు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను, విద్యార్థులకు అందిస్తున్న కానుకలను గురించి పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు తెలియజేశారు. ప్రభుత్వ బడి అంటే మనబడి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారన్నారు. తల్లిదండ్రులు తరచూ ఉపాధ్యాయులను కలుస్తూ పిల్లల గురించి తెలుసుకుంటూ ఉండాలని తద్వారా మంచి అభివృద్ధి సాధించవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# శివశక్తి ఫౌండేషన్ సివిల్స్ ఉచిత శిక్షణకు 13 మంది అభ్యర్థుల ఎంపిక

**మహిళా అభ్యర్థులను అభినందించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**





**వినుకొండ మేజర్ న్యూస్ :** ముందుగానే ప్రకటించినట్లుగా ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఆధారంగా సివిల్స్ ఉచిత శిక్షణకు అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఈ మేరకు అర్హత సాధించిన 13 మందిని సోమవారం వినుకొండలోని చీఫ్ విప్ క్యాంపు కార్యాలయంలో అభినందించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మంచి లక్ష్యం కోసం కలిసి వస్తున్న లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ అధినేత డా. లక్ష్మయ్యను ప్రత్యేకంగా అభినందిస్తున్నా అన్నారు. ఎంపికైన వారికి శిక్షణ పరంగా వారు చూసుకుంటున్నారని, వసతి, భోజనం శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో లక్ష్మయ్య వద్ద సివిల్స్, గ్రూప్స్ శిక్షణ తీసుకున్న అనేకమంది ఉన్నతస్థానాల్లో స్థిరపడ్డారని అదేబాటలో కొత్తవారు కూడా నడవాలన్నదే తన ఆకాంక్షగా తెలిపారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా సహకారం తీసుకునే వారు మళ్లీ ఈ సమాజానికి ఉపయోగపడాలనేది తన కోరిక అన్నా రు. జీవితాల్లో స్థిరపడిన తర్వాత ఆదాయంలో కొంత సేవకు ఇవ్వడం, నిజాయతీగా ఉండడం, ఇతరులకు సహాయకారిగా ఉండడం ముఖ్యమన్నారు. ఇప్పుడు చేర్చుకుంటున్న వారికి మళ్లీ 6 నెలలు, ఏడాదికి పరీక్షలు ఉంటాయని, ప్రతిభ ఆధారంగానే కొనసాగింపు ఇస్తామన్నారు. ఎక్కడ ఉన్నా మంచి వ్యక్తిత్వంలో 13 మందికి సేవచేసేలా ఉండాలని సూచించారు.



## ఉండవల్లి ప్రీమియర్ నాకౌట్ లీగ్ పోటీలు ప్రారంభం

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** ఉండవల్లి దేవుడి మాన్యంలో సోమవారం ఉదయం ఉండవల్లి ప్రీమియర్ నాకౌట్ లీగ్ను జనసేన నియోజకవర్గ నాయకులు టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ 44 టీమ్స్, 20 మ్యాచ్‌లు 9రోజుల పాటు పోటీలు జరగనున్నాయని వెల్లడించారు. టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఉండవల్లి యువకులను ప్రత్యేకంగా అభినందించారు. టాస్ గెలిచిన లెవెన్ రైజర్స్ బాటింగ్ ఎంపిక చేసుకోగా ఇరు జట్లకు బెస్ట్ విషెస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో లీగ్ నిర్వాహకులు జయరాం, నవీన్, నాగార్జున, దినేష్ రెడ్డి, గని షేక్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ విలాస్‌లో ఆర్‌యూబీ నిర్మాణం సాంకేతికంగా సాధ్యం కాదు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర రావుతో కలిసి పాల్గొన్నారు. ఆర్వోబీ నిర్మాణ ప్రభావిత భవనాల యజమానులలో తొలుత సమ్మతి తెలిపిన 21 మందికి సంబంధించిన నిర్మాణాల నష్టపరిహారం నిమిత్తం రూ. 71 లక్షల చెక్కులను కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ అందించారు. ఈ సంధర్భంగా కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ 1950 లో నిర్మించిన శంకర్ విలాస్ బ్రిడ్జ్ శిధిలావస్థకు చేరుకుందని, దీనిపై ట్రాఫిక్ రద్దీ కారణంగా సమీపంలోని జీజీహెచ్ కు అత్యవసర చికిత్స నిమిత్తం వచ్చే రోగులు మరణిస్తున్న సంఘటనలు జరుగుతున్నాయ న్నారు. గుంటూరు జిల్లాకు 40 ఏళ్ళ అనంతరం దక్కిన కేంద్ర మంత్రి పదవిని అదృష్టంగా భావిస్తూ దీనిని సద్వినియోగం చేసుకొని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు సహకారంతో శంకర్ విలాస్ బ్రిడ్జ్ నిర్మాణానికి అతితక్కువ కాలంలోనే అన్ని రకాల అనుమతులు , నిధులు మంజూరు చేశారన్నారు. గతంలో నగరంలో నందివెలుగు రోడ్డులో ఆర్వోబీని 2014 లో మంజూరు చేస్తే పనులు ప్రారంభించటానికి 2017 వరకు సమయం పట్టిందని, కానీ శంకర్ విలాస్ బ్రిడ్జ్ నిర్మాణానికి అవరమైన అన్ని ప్రక్రియలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో ఆరు నెలల్లోనే పూర్తి చేయటం జరిగిందన్నారు. పరిపాలన, సాంకేతిక అనుమతులు మంజూరుతో పాటు టెండరు ప్రక్రియను పూర్తి చేసి అవసరం అనుకుంటే రేపే పనులు ప్రారంభించేలా సిద్ధంగా ఉన్నామన్నారు. ఆర్వోబీ నిర్మాణంపై కొంత మంది కావాలని అపోహలు సృష్టిస్తున్నారన్నారు. రహదారి విస్తరణ కోసం అక్కడ జీవనోపాధి పొందుతున్నవారికి కొంత ఇబ్బంది జరుగుతుందని కానీ విశాలదృక్పథంతో అర్థం చేసుకొని స్థలాలు ఇవ్వటానికి స్వయంగా వచ్చి సమ్మతించిన భవన యజమానులకు కూటమి ప్రభుత్వం తరుపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నామన్నారు. ప్రభుత్వం నష్టం వాటిల్లే భవన యజమానులకు సాధ్యం అయినంత వరకు పరిహారం అందిస్తుందన్నారు. ప్రజలను అయోమయానికి గురిచేసే లేనిపోని అర్థం పర్థం లేని అరోపణలు తీసుకువచ్చి అపోహలు కల్పించవద్దన్నారు. వీటిలో ముఖ్యంగా ఆర్ యూ బీ తరువాత మాత్రమే ఆర్వోబీ నిర్మాణం చేయాలని చెబుతున్నారని, వాస్తవానికి 70 ఏళ్ళ క్రితం నిర్మించిన బ్రిడ్జ్ కావటం వలన ప్రస్తుతం అక్కడ ఆర్ యూ బీ కట్టడానికి సాంకేతికంగా సాధ్యం కాదన్నారు. ఇక్కడ ఉన్న వాహనాల రద్దీకి ఆర్ యూ బీ నిర్మాణం అంత అనుకూలంగా ఉండదని, తరువాత ఆర్వోబీ నిర్మించాలన్నా అప్పుడు ఇదే పరిస్థితి ఉంటుందన్నారు. అయితే అక్కడ కొంత మంది తెలపిన అభ్యంతరాలపై అధికారులతో నాలుగు సార్లు సమావేశం నిర్వహించి, అన్ని సమస్యలకు పరిష్కారం చూపటం జరిగిందన్నారు. వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ప్రస్తుతం నిర్మిస్తున్న ఆర్వోబీ వద్ద అవసరమైతే భవిష్యత్తులో ఆర్ యూ బీ సైతం నిర్మించేలా డిజన్ చేయటం జరిగిందన్నారు. అండర్ పాస్ లకు సంబంధించి అరండాలపేట నాల్గవ లైను వద్ద 60 అడుగుల వెడల్పుతో ప్రభుత్వ ఆసుపత్రి సమగ్ర ఆసుపత్రి వద్ద, అరండాలపేట ఐదవ లైను వద్ద 44 అడుగుల వెడల్పుతోను మూడు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పొడవుకు సంబంధించి బ్రిడ్జ్ పొడవు గతంలో 436 మీటర్లు ఉంటే ప్రస్తుతం 930 మీటర్లు పొడవుతో నిర్మిస్తున్నామన్నారు. కిమీ కంటే ఎక్కువ పొడవు నిర్మించాలంటున్నా రని దీనిని ఫ్లై ఓవర్ అంటారు, దీని నిర్మాణానికి అవసరమైన ప్రాంతాల్లోనే అనుమతులు ఇవ్వటం జరుగుతుం దన్నారు. బ్రిడ్జ్ ఎక్కువ పొడవుతో నిర్మించటం వలన అనవసరంగా మరింత ఎక్కువ మంది భవన యజమానులు నష్టపోవాల్సి వస్తుందని మరల వారు కోర్టులకు వెళితే బ్రిడ్జ నిర్మాణం నిలిచిపోతుంద న్న ఆలోచన చేస్తున్నారన్నారు. ప్రజలు అర్థం చేసుకోవాలని రైల్వే ట్రాకు దాటుకుంటూ సమీపంలోని భవనాలకు సాధ్యమైనంత తక్కువ నష్టం కలిగేలా బ్రిడ్జి నిర్మించటమే ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్డులో 120 అడుగులలో ఇరువైపుల 25 అడుగులతో సర్వీస్ రోడ్లు వస్తున్నాయని, ఎత్తు గతంలో 5.9 మీటర్లు ఉంటే ప్రస్తుతం 9 మీటర్లకు ఎత్తు పెంచి డబల్ డెక్కర్ బస్సు సైతం బ్రిడ్జి క్రింద నుంచి వెళ్ళేలా అవకాశం కల్పించటం జరిగిందన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ శంకర్ విలాస్ వద్ద 1950లో ఆర్వోబీ నిర్మించటం జరిగిందన్నారు. నూతన ఆర్వోబీ నిర్మాణానికి మాస్టర్ ప్లాన్ ప్రకారం 120 అడుగులతో పాటు సర్వీస్ రోడ్ల కోసం హిందూ కళాశాల సెంటరు నుంచి లాడ్జి సెంటరు కోసం రహదారి విస్తరణ చేపట్టడం జరుగుతుం దన్నారు. రహదారి విస్తరణ వలన 7రాష్ట్ర ప్రభుత్వం, ఆరు కేంద్ర ప్రభుత్వ, 14 మిషనరీలవి, 2 రిలీజియస్ వి, 47 ప్రైవేటు వ్యక్తుల భవనాలు మొత్తం 134 భవనాలకు నష్టం జరుగుతుం దన్నారు. ఇప్పటికే 36 మంది సమ్మతి తెలిపారని, కోర్టును ఆశ్రయించిన ఆరుగురు సమ్మతి తెలిపారన్నారు. ఆర్బీపీ ప్రకారం నిబంధనలు అనుసరించి భవనాల నిర్మాణాలు నష్టానికి నగదు, కోల్పోయిన స్థలానికి టీడీఆర్ బాండ్లు ఇవ్వటం జరుగుతుందన్నారు. తొలి దశలో సమ్మతి తెలిపిన 21 మందికి నిర్మాణాల నష్టపరిహారం క్రింద దాదాపు రూ.70 లక్షలు చెక్కులను కేంద్ర మంత్రి చేతులు మీదుగా అందించటం జరుగుతుందన్నారు. నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుంచి వీరికి నష్టపరిహారం అందిస్తున్నామన్నారు. కోల్పోయిన స్థలాలకు టీడీఆర్ బాండ్లు 45 రోజుల్లో అందించేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భవనాలకు సంబంధించి ప్రహరీ గోడల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నా మని, తాత్కాలికంగా వారికి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రహదారి విస్తరణ భవనాల తొలగింపు తరువాత సైడు డ్రైయిన్లు నిర్మాణానికి నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుంచి పనులు మంజూరు చేయటం జరిగిందన్నారు. కోర్టులను ఆశ్రయించిన భవన యజమానులకు భూసేకరణ ద్వారా నష్ట పరిహారం అందించాలని కోర్టు ఆదేశించటం జరిగిందని, భూసేకరణ ద్వారా పరిహారం తక్కువగా వస్తుందని వారికి తెలియచేయటంతో వీరిలో 6 మంది ఇప్పటికే నిర్మాణాలకు నష్టపరిహారం, టీడీఆర్ బాండ్లు తీసుకోవటానికి సమ్మతి తెలిపారన్నారు. మిగతావారికి నిబంధనల ప్రకారం పరిహారం చెల్లింపుకు చర్యలు తీసుకుంటు మన్నారు. ఆర్వోబీ నిర్మాణానికి వీలుగా బీఎస్ఎన్ఎల్, విద్యుత్, కేబుల్ వైర్లు నిర్దేశిత సమయంలో పక్కకు తరలించేలా చర్యలు తీసుకోవటం జరుగుతుంద న్నారు. శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు నగర ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి పనులను చేపట్టడానికి యజ్ఞం లా కృషి చేస్తున్నారన్నారు. నగరవాసుల దశాబ్దాల నాటికి చిరకాల కోరిక తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలను కలిపే శంకర్ విలాస్ వద్ద నూతన ఆర్వోబీ నిర్మాణానికి ఎనిమిది నెలల్లోనే ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకొని యుద్ధంలాగా కేంద్ర మంత్రి పయత్నం చేశారన్నారు. ఆర్వోబీ పునర్ నిర్మాణంలో ఉన్న చిన్న ఇబ్బందులను సైతం కొంత మంది స్వార్ధ పరులు దుష్ప్రచారం చేస్తూ బ్రిడ్జ్ నిర్మాణాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. ఆర్వోబీ నిర్మాణ డిజైన్ పై నిష్ణాతులైన ఐఐటీ నిపుణులతో మాట్లాడి బహిరంగ చర్చకు వస్తే పూర్తి స్థాయిలో సమాధానం చెప్పటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రానున్న 40 సంవత్సరాల ప్రజల అవసరాలు తీర్చే ప్రణాళికతో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్వోబీ నిర్మిస్తున్నామ న్నారు. దీనిపై సాంకేతిక అవగాహన కావాలంటే ఆర్ అండ్ బీ , రైల్వే, జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు పూర్తిగా తెలియచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. నగర ప్రజల అవసరాలకే ప్రధమ ప్రాధాన్యత ఇస్తూ ఆర్వోబీ నిర్మాణం వలన నష్టం జరుగుతున్న వారికి నిర్మాణాల పరిహారం నగదు రూపంలోను, స్థలానికి సంబంధించిన పరిహారం టీడీఆర్ బాండ్ల రూపంలోను అందించటం జరుగుతుందన్నారు. గుంటూరు అభివృద్ధిలో భాగంగా ఆర్వోబీ పునర్ నిర్మాణం తప్పకుండా చేపడతామన్నారు. శాసనసభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ శంకర్ విలాస్ వద్ద ఆర్వోబీ ట్రాఫిక్ రద్దీ, బలహీనంగా మారిన కారణంగా పెద్ద ఎత్తున ప్రజలు నూతన ఆర్వోబీ నిర్మాణం చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని కోరిన నేపథ్యంలో కేంద్ర మంత్రి వర్యులు నిర్విరామంగా కృషి చేసి చాలా వేగవంతంగా నిర్మాణానికి సంబంధించిన డిజైన్లు రూపొందించ టం జరిగిందన్నారు. కానీ కొంత మంది నాయకులు, కొంత మంది వ్యాపారులు దీని ఉద్దేశ్యంను ప్రక్కదారి పట్టిస్తూ ప్రజల్లో అపోహలు సృష్టిస్తూ బ్రిడ్జ్ నిర్మాణాన్ని అపాలని చూస్తున్నారన్నారని, ఇది సమర్థమైనది కాదన్నారు. ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి లో భాగంగా గతం కంటే ఆర్వోబీని నాలుగు లైన్లు విస్తరించి, సర్వీస్ రోడ్లుతో, అండర్ పాస్ లతోను, పొడవు, ఎత్తు పెంచి నిర్మించటం జరుగుతుందన్నారు. కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆర్వోబీ నిర్మాణానికి కేంద్ర నుంచి నిధులు తీసుకువచ్చారని, దీనిని అనవసరంగా పక్కదారి పట్టించకుండా ప్రజలు అభివృద్ధి పనులకు సహకరించాలన్నారు. శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ 2047లో భాగంగా గుంటూరు నగరాన్ని రాజధాని ప్రాంతంతో కలిపి విశ్వనగరంగా తీర్చిదిద్దటానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నగరంలో నాలుగు బ్రిడ్జ్ ల నిర్మాణాలను మంజూరు చేయించారని, ఇవి అన్ని పూర్తి అవుతాయన్నారు. శంకర్ విలాస్ ఆర్వోబీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాంకేతిక పరిశీలించి డిజైన్లు అనుమతించాని, దీనిని సాంకేతిక అంశాలపై మాట్లాడే అర్హత ఎవరికి లేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వచ్చిన డీపీఆర్లను సైతం వెనక్కి పంపిన ప్రభుద్ధలని, సాంకేతిక అనుమతులు వచ్చిన వాటిని అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. నగరంలో 50 లక్షల మందికి ఉపయోగపడే ఆర్వోబీని అడ్డుకుంటే చరిత్రహీనులవుతారన్నారు. జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్ఓబి పనులు ప్రారంభానికి ముందే నష్ట పరిహారం ఇవ్వడం ప్రజల పట్ల కూటమి ప్రభుత్వ అంకిత భావం, అధికారుల కృషికి తార్కాణమన్నారు. ప్రస్తుతం శంకర విలాస్ వంతెన నిర్మాణ పనులపై అపోహలు సృష్టించే వారు, ఎన్నో ఏళ్ళ నుండి నిలిచిన నందివెలుగు రోడ్ ఆర్ఓబి పురోగతిపై ఎందుకు ముందుకు రాలేదని ప్రశ్నించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సిహెచ్. తిరుపతిరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గత 5ఏళ్ల పాలన వలన శిధిలావస్థలో ఉన్న రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం పునర్నిర్మాణం చేస్తుందన్నారు. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న శంకర్ విలాస్ ఆర్ఓబి పనులను కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం అడ్డుకుంటున్నారన్నారు. నగరాన్ని స్వచ్ఛ, సశ్యామల నగరంగా అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఎసిపి రెహ్మాన్, టిడిపి ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## పోప్ ఫ్రాన్సిస్‌కు ఘననివాళి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఇండియన్ ఇంటలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షులు జి శాంతమూర్తి పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూశారు. సోమవారం వాటికన్లోని కాసా శాంటా మార్టా నివాసంలో ఆయన తుది శ్వాస విడిచారు. ఇటీవల అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యారు. ఈస్టర్ సందర్భంగా ఆదివారం సందేశం కూడా ఇచ్చారు. అలాగే ఆదివారం వాటికన్లో పోప్ను అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కలిశారు.




ఈ సందర్భంగా ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని గంటల వ్యవధిలోనే ఆయన మరణించారు. పోప్ మృతి పట్ల పలు దేశాల అధినేతలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. పోప్ ఫ్రాన్సిస్ అసలు పేరు జార్జ్ మారియో బెర్గోగ్లియో. అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్‌లో 1936 డిసెంబర్ 17న ఈయన జన్మించారు. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఎన్నికయ్యారు. జి.శాంతమూర్తి ,డాక్టర్ కె.ఏ పాల్,డాక్టర్. కాపిరెడ్డి కృష్ణా రెడ్డిసభ్యులు టి.ఆర్. రమేష్,జయప్రకాష్ బాబు,ఇన్నయరెడ్డి,ఆదిరెడ్డి,రుకియాబేగం,పాల్ ప్రసాద్, జాషువా తదితరులువారి ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశించారు.

## సీడ్ యాక్సెస్ రోడ్డుకు లైన్ క్లియర్..!

(మొదటి పేజీ తరువాయి)

మణిపాల్ ఆసుపత్రి వద్ద జాతీయ రహదారితో అనుసంధానించేందుకు 3.06 కి.మీ. రహదారిని రెండో ప్యాకేజీగా విభజించారు.

**రాజధానికి రాకపోకలకు కీలకం :** 18.270 కి.మీ. తొలి ప్యాకేజీలో భాగంగా మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం వరకు సుమారు 14 కి.మీ.ల రహదారిని 8 వరుసలుగా టీడీపీ హయాంలోనే పూర్తి చేశారు. అయితే ఆశ్రమం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు 4 కి.మీ. రోడ్డు నిర్మాణం భూసమీకరణ సమస్యలతో నిలిచిపోయింది. రాజధానికి రాకపోకలకు కీలకమైన ఈ ప్రధాన రహదారిని వైఎస్సార్సీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. దీన్ని పక్కనపెట్టి కరకట్ట రహదారిని విస్తరిస్తామని చెప్పినా అదీ పూర్తి చేయలేదు. ఆ గ్రామాల భూముల్లోంచి వెళ్తుంది : మంతెన ఆశ్రమం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు సీడ్‌యాక్సెస్ రోడ్డు ఉండవల్లి, పెనుమాక గ్రామాల భూముల్లోంచి వెళ్తుంది. భూసమీకరణలో భూములివ్వాల్సిన వారిలో ఎక్కువ మంది ఆ గ్రామాల పరిధిలోనే ఉన్నారు. దాంతో ఉండవల్లి గ్రామానికి సంబంధించి ముసాయిదా ఎల్‌పీఎస్ లేఅవుట్, పెనుమాక గ్రామానికి సంబంధించి జరీబు భూముల రైతులకు ఎల్‌పీఎస్ లేఅవుట్ ఇంకా సిద్ధం కాలేదు. ఉండవల్లి, పెనుమాక గ్రామాల పరిధిలోని రైతుల నుంచి మొత్తం భూమి సమీకరించేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉంది.

**సీఆర్‌డీఏ సమావేశంలో ఆమోదం :** ఈ నేపథ్యంలో తొలుత సీడ్‌యాక్సెస్ రోడ్డుకు అవసరమైన భూములను తీసుకునేందుకు రైతులతో సీఆర్‌డీఏ జరిపిన సంప్రదింపులు ఫలించాయి. భూమిలిచ్చేందుకు సమ్మతించిన రైతులు తమకు స్థలాల్ని సీడ్‌యాక్సెస్ రోడ్డుకు సమీపంలోని గ్రామాలకు చెందిన ఎల్‌పీఎస్ లేఅవుట్లలో ఇవ్వాలని కోరారు. వారికి వెంకటపాలెం,వెలగపూడి, మందడం గ్రామాల పరిధిలోని ఎల్‌పీఎస్ లేఅవుట్లలో స్థలాలు కేటాయించనున్నారు. ఈ ప్రతిపాదనను ఇటీవల ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సీఆర్‌డీఏ సమావేశంలో ఆమోదించారు.

**ఇదే ప్రధాన రహదారి :** సీడ్ యాక్సెస్ రోడ్డును ఇ-3 రహదారిగా వ్యవహరి స్తున్నారు. రాజధానిలోని అన్ని ముఖ్య రహదారులు దీనితో అనుసంధాన మవుతాయి. రాజధానిలో నిర్మాణ పనులు వేగం పుంజు కోవడంతో నిర్మాణ సామగ్రి, యంత్రాలు, ఇతర పరికరాలను తెచ్చుకునేందుకు ప్రస్తుతానికి ఇదే ప్రధాన రహదారి కానుంది. దీన్ని తొలి దశలో ప్రకాశం బ్యారేజీ వరకైనా వేగంగా పూర్తి చేయాలని భావిస్తున్నారు.

## హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన సలహాదారు షరీఫ్‌తో కలిసి ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా హజ్ యాత్రికుల కోసం ప్రత్యేకంగా ఎమ్మెల్యే భోజన వసతి కల్పించారు. అనంతరం యాత్రికులతో కొద్ది సేపు మాట్లాడారు. హజ్ యాత్రకు వెళ్లే వారు కొన్ని నిర్దిష్టమైన వ్యాక్సిన్‌లు తీసుకోవడం తప్పనిసరని చెప్పారు. వీటిలో మెనింజైటిస్, పోలియో, ఇన్ఫ్లుఎంజా వంటి టీకాలు అవసరమని వివరించారు. సౌదీ అరేబియా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ టీకాలు వేయించుకోవాలని ఆయన వివరించారు. రాష్ట్రంలో హజ్ యాత్రికుల సదుపాయాల కోసం అసెంబ్లీ వేదికగా ప్రస్తావించానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు షరీఫ్ మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లేవారు ఎల్లప్పుడూ తాజా సమాచారం కోసం హజ్ కమిటీ, సంబంధిత ప్రభుత్వ అధికారుల సూచనలు పాటించాలని చెప్పారు. హజ్ యాత్ర చేయడమంటే దేవుని ఆశీర్వాదం పొందినట్టేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో హసన్ బాషా, కే డెంటల్ హాస్పిటల్ అధినేత రఫూల్, ఇంచార్జ్ మేయర్ సజీల, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, హజ్ సొసైటీ సభ్యులు ఖమర్, అలీమ్, రఫీ, షౌకత్, ఇతర నాయకుల పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే టిడిపి ముఖ్యలక్ష్యం : ఎమ్మెల్యే జూలకంటి



వెల్దుర్తి, మేజర్ న్యూస్ :

కార్యకర్తల సంక్షేమమే టిడిపి ముఖ్య లక్ష్యమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. వెల్దుర్తికి చెందిన పాలపర్తి వీరప్పయ్యచారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా.., పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తగా ఉన్న ఆ కుటుంబానికి రూ. 5 లక్షల ప్రమాద భీమా ఇచ్చి, పార్టీ ఆదుకుందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం సంబంధిత 5 లక్షల రూపాయల నగదు చెక్కును, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సంతకం చేసిన ఇన్సూరెన్స్ క్లయిమ్ ధ్రువ పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మృతుని భార్య కృష్ణకుమారికి ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, వెల్దుర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెఎల్ యులో నూతన ఆవిష్కరణలపై అవగాహన సదస్సు



జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ను ప్రారంభిస్తున్న ఎసిఐసి సిఇఒ డాక్టర్ రమణ్ కాంత్ తదితరులు.

తాడేపల్లి,మేజర్ న్యూస్:

వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని కామర్స్ విభాగం అధ్వర్యంలో అంకుర సంస్థలు, నూతన ఆవిష్కరణల ఏర్పాటు చేయడంలో కావలసిన నైపుణ్యాలను ఎలా మెరుగుపరచుకోవాలనే అంశం పై అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. సదస్సుకు ఎంహెచ్ఎస్.డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, ఎసిఐసి సిఇఒ రమణ్ కాంత్ లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.కిషోర్ బాబు మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సు ద్వారా విద్యార్థులు అంకుర సంస్థలను, నూతన ఆవిష్కరణలను ఏర్పాటు చేయడంలో నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడానికి ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్దులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు. ఎసిఐసి సిఇఒ రమణ్ కాంత్ మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలను ఏర్పాటు చేయడానికి ఏవిధమైన తోడ్పాటు కావాలి, ఎలా ప్రారంభించాలనే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, ఎంహెచ్ఎస్.డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, ఎసిఐసి సిఇఒ రమణ్ కాంత్, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ శాంతకుమారి, ఉప విభాగాధిపతి డాక్టర్ షాహిద్ షాకర్ అహ్మద్, ఆచార్యులు వెంకటేశ్వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిలువూరు అంగన్వాడీ కేంద్రంలో “పోషణ పక్వాడపై “అవగాహన.



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండలంలోని చిలువూరు అంగన్వాడి కేంద్రంలో” పోషణ పక్వాడా “పై ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గర్భిణీ ,బాలింతలకు, చిన్న పిల్లలకు ,ఆరోగ్యకరమైన పోషకాహారం ఎలా అందించాల.నే కార్యక్రమం పై ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని సూచనలు చేశారు. దీనిలో భాగంగా గర్భిణీలకు, వెయ్యి రోజుల సంరక్షణపై, అవగాహన కల్పించి ఆకుకూరలు ,కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు ఆహారంలో ఉండే విధంగా ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిహెచ్. మాణిక్యం, ఏఎన్ఎం చాముండేశ్వరి , ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ,గర్భిణీలు, బాలింతలు ,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

### అమెరికా ఉపాధ్యక్షుడు పర్యటనకు వ్యతిరేకంగా

# రైతు సంఘం నిరసన




తాడేపల్లి,మేజర్ న్యూస్:

భారత ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా ఆదేశాలకు తలొగ్గి అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలు జరుగుతుండగానే అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ భారతదేశానికి రావడం ఆల్ ఇండియా కిసాన్ సభ పూర్తిగా వ్యతిరేకిస్తుందని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు అన్నారు. ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి ప్రాతూరు రోడ్డు జాతీయ రహదారి వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో వాన్స్ గో బ్యాక్ నినాదంతో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. రైతు సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు మోదుగుల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జొన్నా శివశంకరరావు పాల్గొని మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్య వాదానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా దాసోహం అయిందని విమర్శించారు. భారతదేశ ఎగుమతులలో సుమారు 18% అమెరికాకు చేస్తుందన్నారు.. ఈ ఎగుమతుల కారణంగా అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాల నేపథ్యంలో వ్యవసాయంతో పాటు సాధారణ ఔషధాలు, ఆటో విడిభాగాలు ఆయా రంగాలలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికుల ఎం ఎస్ ఎం ఈ ల ప్రయోజనాలకు కూడా తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. దేశంలో వాన్స్ పర్యటన బహుళ జాతి కంపెనీలకు లాభాలు చేకూర్చడానికేనన్నారు. ఇప్పటికే కార్ల కంపెనీలు లపై సుంకాలు తగ్గించి వేయడం దేశవ్యాప్తంగా కార్లు వ్యాపార వ్యవస్థను కుదేలయ్యే విధంగా చేశారన్నారు. అమెరికా నుండి దిగుమతి అయ్యే పాల ఉత్పత్తులపై, గోధుమ, బార్లీ, వాల్నట్స్, బాదంపప్పు తదితర వ్యవసాయ ఉత్పత్తులపై వేసే సుంకాలు తగ్గించాలని ఏఐకేఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. భారతదేశాన్ని కార్పొరేట్ కంపెనీలకు ధారాధత్వం చేసే నరేంద్ర మోడీ విధానాలను దేశవ్యాప్తంగా రైతాంగం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బహుళ జాతి కంపెనీలతో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే ఈ ఒప్పందాలను ఏఐకేఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. బహుళ జాతి కంపెనీల నుండి దేశాన్ని రక్షించుకోవాలని ఏఐకేఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. వాన్స్ గో బ్యాక్ నినాదంతో గ్రామ గ్రామాన రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు వెల్లువెత్తుతున్నాయన్నారు. కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ మాట్లాడుతూ ఇప్పటికే వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్న తరుణంలో, వాణిజ్య ఒప్పందాలు చేసుకునేందుకు అమెరికా ఉపాధ్యక్షుడు తన కుటుంబంతో భారత దేశంలో పర్యటన చేయడం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు దొంతి రెడ్డి శ్రీనివాస కుమారి, రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, రైతు సంఘం రాజధాని నాయకులు టి బక్కిరెడ్డి, దాసరి సురేష్, నాగ పోగు విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

# కేఎల్ యులో పూర్వ విద్యార్థుల ఆన్ లైన్ ఔత్సాహిక సదస్సు

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

వడ్డేశ్వరం కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సంబంధాల విభాగం ఆధ్వర్యంలో యువ పూర్వ విద్యార్థుల వ్యవస్థాపకుల సదస్సును సోమవారం ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా విస్తరించి సొంత వ్యాపారాలను స్థాపించిన కెఎల్ యు పూర్వ విద్యార్దులు సుమారు 50 మంది పాల్గొన్నారని కెఎల్ పూర్వ విద్యార్దుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్య తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఎంతగా అభివృద్ధి చెందినా తమ మాతృ విద్యాలయం అయిన కెఎల్ యును గుర్తు చేసుకుంటూ, సమయం కేటాయించి ఈ సదస్సు లో పాల్గొనడం అభినందనీయమన్నారు.

వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ మాట్లాడుతూ తమ వర్సిటీ విద్యార్థులలో ప్రతిభను ప్రోత్సహిస్తూ, అవసరమైన వనరులను, మెంటార్ షిప్‌లు, స్టార్ట్ అప్ మద్దతు వంటి అనేక సదుపాయాలను అందిస్తున్నట్లు వివరించారు. సదస్సులో పలువురు పూర్వ విద్యార్థులు తమ జీవిత విశేషాలను పంచుకుంటూ డాక్టర్ శ్రీ కావ్య పూర్వ విద్యార్థుల పట్ల చూపిస్తున్న అంకిత భావాన్ని అభినందించారు. వారు ప్రస్తుత విద్యార్థులకు మెంటార్‌షిప్ కార్యక్రమాలు, ఇంటర్న్ షిప్‌లు, ఉద్యోగ అవకాశాలు వంటి అవకాశాలను తమ సంస్థల ద్వారా అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, విద్యార్ధి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**- డీఎస్సీ అభ్యర్థుల కళ్ళల్లో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం**
**- రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్**

గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్: ప్రభుత్వం ఏర్పాటైన తొలిరోజే మొదటి సంతకం డీఎస్సీ నియమకాలపై సంతకం చేస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన మాటను నిలబెట్టుకున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ విలేకరులతో సోమవారం పేర్కొన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అభ్యర్థులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఊరట కలిగించిందని అన్నారు. గత ఎన్నో ఏళ్లుగా డీఎస్సీ అభ్యర్థులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని ,వారి కలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేయటం హర్ష ణీయం అన్నారు. గత ప్రభుత్వం డిఎస్సి అభ్యర్థులను పట్టించుకోలేదని తెలిపారు. ఆ కారణంగా చాలామంది వయసు పెరిగిపోయిందని అయితే ఇది గమనించిన కూటమి ప్రభుత్వం వయే పరిమితి విషయంలో కూడా సడలింపులు ఇచ్చిందని తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 1159 పోస్టులు భర్తీ కానున్నాయని వెల్లడించారు. వీటిలో కొన్నిటి వివరాలు తెలుసుకుందాం ఓసీలకు 461, బిసి ఏ కేటగిరిలో 86, బి సి బి కేటగిరీలో 108, బీసీసీలో 11, బి సి డి లో 77 ,బిసిఈ లో 45, ఎస్సీ గ్రేడ్ వన్ లో 22, ఎస్సీ గ్రేడ్ 2 లో 70, ఎస్సీ గ్రేడ్ 3 లో 88 ,ఎస్టి 65, ఈడబ్ల్యూఎస్ 108, పీహెచ్ హియర్ కు రెండు కేటాయింపులు జరిగాయని చెప్పారు .ప్రకటించిన విధంగా



డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడమే కాకుండా అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు చర్యలు తీసుకోవడం శుభ పరిణామం అన్నారు.

మూడు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తి కానుందని వెల్లడించారు మే 15 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని, జూన్ 5 నుండి జూలై ఆరో తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు . కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యతో ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించాలనే వారి కలలు నెరవేరనున్నాయని అన్నారు.

# జీఎంసీలో పారిశుధ్య పనులు చేయడానికి కార్మికులు కావాలి

**పని కావాల్సిన వారు ఈ 08632345103 కి కాల్ చేయండి: నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :
గుంటూరు నగరంలో పారిశుధ్య పనులు చేయడానికి రోజువారీ వేతనంపై కార్మికులు అవసరమని, ఆసక్తి కల్గిన వారు గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాల్ సెంటర్ లో నేరుగా లేదా 08632345103 కి కాల్ చేసి తమ వివరాలు నమోదు చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టడం ద్వారా నగరాన్ని స్వచ్ఛ గుంటూరుగా తీర్చి దిద్దుకోవాడానికి ప్రస్తుతం ఉన్న కార్మికులకు అదనంగా కార్మికులు అవసరమన్నారు. కనుక రోజువారీ వేతనంపై కేటాయించిన ప్రాంతాల్లో కేటాయించిన పారిశుధ్య పనులు చేయడానికి ఆసక్తి ఉన్నవారు వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.




# వచ్చే నెల 4న అన్నమయ్య పాటల పోటీలు

తెనాలి, మేజర్ న్యూస్




శ్రీ వెంకటేశ్వర అన్నమాచార్య సంకీర్తన సేవా బృందం తెనాలి వారి ఆధ్వర్యంలో వరకు తెనాలి బోస్ రోడ్ లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణం వెనుక భాగంలో ఉన్న గీతా మందిరములో అన్నమయ్య పాటల పోటీలు నిర్వహించనున్నట్లు కన్వీనర్ కొండపి శ్రీనివాసరావు తెలిపారు. వచ్చే నెల 4 వ తేదీన నిర్వహించి పోటీల్లో 8 సంవత్సరముల నుండి 50 సంవత్సరాలు వరకు ఎవరైనా అన్నమయ్య పాటల పోటీల్లో పాల్గొనవచ్చు.జూనియర్ 1 విభాగంలో 8 సంవత్సరముల నుండి 13 సంవత్సరములు ఉన్నారు పాల్గొనవచ్చునని తెలిపారు. జూనియర్ 2 విభాగం 14 సంవత్సరముల నుండి 20 సంవత్సరముల వయస్సు వారు పాల్గొన్న వచ్చిన్నారు. సీనియర్ 1 విభాగములో 21 సంవత్సరముల నుండి 35 సంవత్సరం వరకు


సీనియర్ 2 విభాగము లో 36 సంవత్సరం నుండి 50 సంవత్సరాలు వారు పాల్గొనవచ్చునని తెలిపారు. జూనియర్ విభాగాలకి ఒక్కొక్క దానికి మొదటి బహుమతి రూ.1000, రెండో బహుమతి రూ.500, మూడో బహుమతి రూ.300 అందిస్తామని తెలిపారు. జూనియర్ 1 విభాగానికి పదిమందికి ప్రోత్సా బహుమతులు ఉంటాయన్నారు. సీనియర్ విభాగానికి ఒక్కొక్క విభాగానికి మొదటి బహుమతి రూ. 500, రెండో బహుమతి రూ.300, మూడో బహుమతి రూ.200 అందిస్తామన్నారు. ఈ అన్నమయ్య పాటలు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మెమెంటో అందిస్తామన్నారు. అన్నమయ్య పాటల్లో పాల్గొనే వారు 9246440685, ఈ నెంబర్ కి వాట్సాప్ ద్వారా ముందుగా మీ పేరు సెల్ నెంబర్ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ పోటీలో పాల్గొనేవారుఅందరూ తప్పనిసరిగా సాంప్రదాయ దుస్తులు ధరించాలని సూచించారు, మహిళలు జడ వేసుకుని నుదుటున బొట్టు పెట్టుకొని రావలని కోరారు. ఈ అన్నమయ్య పాటలు పోటీలు కేవలం భక్తి భావం పెంపొందించడంతో పాటు అన్నమయ్య సంకీర్తన ప్రచార నిమిత్తం నిర్వహించబడుతుందని సంస్థ కన్వీనర్ కొండపి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం దేవస్థాన ప్రాంగణంలో పోటీలకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో అందె బాలచంద్రమౌళి, తన్మయి, వీరంశెట్టిఉమామహేశ్వరరావు, వీరంశెట్టి లక్ష్మీరజిని, సుబ్బారావు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు ఇవ్వాలి

తెనాలి, మేజర్ న్యూస్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు అందజేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. సోమవారం తెనాలి రూరల్ మండలం అంగలకుదురు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు ,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబి రెడ్డి ఉపాధి పనులను పరిశీలించి ఉపాధి పని చేస్తున్న వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు అనేక సమస్యలను నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. గత మూడు సంవత్సరాలుగా మేము ఉపాధి హామీ పనులకు వస్తున్నామని ఇంతవరకు మాకు పనిముట్లు అందజేయలేదని తెలిపారు. అలాగే మెడికల్ కిట్లు ,పలుగు ,పార కు డబ్బులు ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .ప్రభుత్వం ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉపాధి హామీ పనిచేసే కూలీలకు మజ్జిగ పంపిణీ చేస్తే బాగుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఈమని అప్పారావు, మలకా శివ సాంబి రెడ్డి గార్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని దానిలో



భాగమే నిధులు తగ్గించేసిందని తెలిపారు. రాష్ట్రంలోను, జిల్లాలోను ఉపాధి హామీ పని చేసిన వారికి డబ్బులు వెంటనే చెల్లించడం లేదని కారణం అడిగితే బ్యాంకులో డబ్బులు పడటం లేదని అధికారులు చెబుతున్నారని ఇది సరైనది కాదని వెంటనే బకాయి డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఉ

పాధి హామీ పనిచేసేవారికి పనిముట్లు అందజేయాలని గతంలో వలె పలుగు , పారకు డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే సమ్మర్ అలవెన్స్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత :నగర కమిషనర్ శ్రీనివాసులు

గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :
గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీల్లోని ఫిర్యాదులకు సంబంధించి, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సోమవారం కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ బర్త్ అండ్ డెత్ విభాగం వద్ద పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి 15 ఫిర్యాదులు అందుకొని, మాట్లాడుతూ డయల్ యువర్ కమిషనర్ కి అందిన అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

# నగరంలో మెరుగైన పారుశుధ్య పనులు చేపట్టేలా కమిషనర్ కృషి

- జీఎంసీలో కొత్తగా కొనుగోలు చేసిన 6 ట్రాక్టర్లను ప్రారంభించిన కేంద్రమంత్రి
- ప్రారంభోత్సవంలో పాల్గొన్న కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని, కలెక్టర్ నాగలక్ష్మి



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో మెరుగైన పారుశుధ్య పనులు చేపట్టేలా నగర కమిషనర్ నేతృత్వంలో పటిష్ట కార్యాచరణ మేరకు కృషి జరుగుతుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రజారోగ్య విభాగానికి అవసరమైన 6 ట్రాక్టర్లను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, కమిషనర్ పులి శ్రీనివాసులు, ఇంచార్జి మేయర్ షేక్ సజీలా, శాసన సభ్యులు నసీర్ అహ్మద్, గల్లా మాధవి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య పనుల్లో మెరుగుదల కోసం గతంలో ఉన్న 22 శానిటరీ డివిజన్లను పర్యవేక్షణ సౌలభ్యం కోసం కమిషనర్ 32 డివిజన్లుగా పెంచారన్నారు. ఆయా డివిజన్లలో చెత్త సేకరణ చేయడానికి వీలుగా ప్రస్తుతం ఉన్న 27 ట్రాక్టర్లకు తోడుగా మరో 6 ట్రాక్టర్లను కొనుగోలు చేసి ప్రజారోగ్య విభాగానికి అందించారన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్ఫూర్తితో స్వచ్ఛ గుంటూరు సాధనకు నగర ప్రజలు కూడా పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.

# మృతుల పెళ్లిరోజు వేడుకలు జరిపిన కూతురు



పెదకాకాని, మేజర్ న్యూస్:- పెదకాకాని గ్రామానికి చెందిన బండ్లమూడి నాగేశ్వరరావు, భార్య విజయలక్ష్మి గతంలో మృతి చెందారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి 45వ, పెళ్లిరోజు వేడుకలు మృతుల కుమార్తె బండ్లమూడి రేఖ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వెనిగండ్ల లీమా అనాథ ఆశ్రమంలో సోమవారం స్వీట్లు పంపిణీ చేసి, ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

# అగ్ని ప్రమాదంలో 5 ఎకరాల వరిగడ్డి దగ్ధం

## అగ్నిమాపక అధికారి కె శ్రీనివాసరావు



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : సోమవారం సాయంత్రం పిడుగురాళ్ల మండలంలో వీరాపురం గ్రామం నందు పరుచూరి రమేష్ కు చెందిన ఐదు ఎకరాల వరిగడ్డి వామి అగ్నిప్రమాదమునకు గురి అయినది. సమాచారాన్ని అందుకొని పిడుగురాళ్ల అగ్నిమాపక శాఖ అధికారి కె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది అగ్నిప్రమాద స్థలమునకు వెళ్లి మంటలను అదుపు చేయడమైనది. ఈ ప్రమాదంలో ఆస్తి నష్టము సుమారు రూ.60,000 వేలు వరకు ఉంటుందని అంచనా, ప్రమాద కారణము తెలియదు విచారణ జరుగుతున్నది.

# హజ్ కమిటీలో నిజమైన ఉలేమాలకే స్థానం కల్పించాలి

## -కూటమి సర్కార్ ఇచ్చిన జీవో 38ని వెనక్కి తీసుకోవాలి

## -ఏపీ హజ్ కమిటీ మాజీ చైర్మన్ బీఎస్ గౌస్ లాజం డిమాండ్

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**
హజ్ కమిటీలో నిజమైన ఉలేమాలకే స్థానం కల్పించాలని, కూటమి సర్కార్ ఇచ్చిన జీవో 38ని వెనక్కి తీసుకోవాలనిఏపీ హజ్ కమిటీ మాజీ చైర్మన్ బీఎస్ గౌస్ లాజం డిమాండ్ చేశారు.తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు.ముస్లింల పవిత్రమైన హజ్‌యాత్ర కోసం నియమించిన కమిటీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు స్థానం కల్పించడం దారుణమన్నారు. ముస్లిం హజ్ కమిటీనియామకాలకు భిన్నంగా కూటమి ప్రభుత్వం పార్టీ వ్యక్తులతో నియామకాలు చేయడం ముస్లిం సమాజాన్ని అవమానించడమేనని అన్నారు. ఈ అనుచిత నియామకాల కోసం జారీ చేసిన జీఓ 38ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే హజ్ కమిటీలో నియమించిన ముగ్గురు టీడీపీ కార్యకర్తలను తొలగించాలని కోరారు.
హజ్ యాత్రికులు మక్కాకు వెళ్లిన తర్వాత కొన్ని కార్యాలు(అర్కాన్లు) చేయాల్సి ఉంటుందని, అక్కడ అర్కాన్లు చెప్పే సామర్థ్యం కేవలం ముస్లిం సయాలజిస్టులైన ముఫ్తీ, హాఫీజు, ఉలేమాలు, మౌల్వీలకు మాత్రమే ఉంటుందన్నారు. అటువంటి ఉలేమాలను పక్కనపెట్టి వారి స్థానంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను నియమించడం సరికాదని హితవు పలికారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

## -వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**
ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థులపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య విమర్శించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో సోమవారం తాడేపల్లిలోని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం అడిషనల్ డైరెక్టర్ జివి రఘురామ్, జాయింట్ డైరెక్టర్ మధుసూదనరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పానుగంటి చైతన్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడం వలన విద్యార్థులు చదువుకు దూరమవుతున్న దుస్థితి రాష్ట్రంలో నెలకొని ఉందని, దీని పర్యవసానం సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓవైపు ఫీజులు కట్టకపోతే కాలేజీలకు రానివ్వమంటూ ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల మొహం మీదే తలుపేస్తున్నారని... మరోవైపు చదువులు పూర్తిచేసినవారికి బకాయిలు కడితే కానీ సర్టిఫికెట్లు ఇవ్వమంటూ ఖరాఖండీగా చెబుతున్నారని తెలిపారు.
దీంతో చేసేదిలేక తల్లిదండ్రులు తమ తల తాకట్టు పెట్టి అప్పులు చేయడమో, అలా అప్పులు కూడా పుట్టని చోట స్వయంగా విద్యార్థులే తమ ఫీజు కోసం కూలి పనులకు వెళ్ళడమో జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సంపద సృష్టిస్తానని ప్రగల్భాలు పలుకుతూ... మరోవైపు విద్యార్థులను ఏకంగా చదువులకే దూరం చేస్తూ పేదరికాన్ని పెంచి పోషిస్తున్నారని విమర్శించారు.




ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు రవిచంద్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంటి రవి, పేటేటి నవీన్, కార్యదర్శి రవీంద్రనాథ్, రీజనల్ కోఆర్డినేటర్లు విఠల్, నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు వినోద్, కోమల సాయి, జిల్లా ఉపాధ్యక్షులు బడే జగదీష్, మంగళగిరి నియోజకవర్గం అధ్యక్షుడు సందీప్, ఖాజా, నర్సింహా, విద్యార్థి నేతలు రాజేష్, కరీం, సాదిక్, అజయ్, కిరణ్, పర్వేజ్, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాయ పాలెంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం

**మంగళగిరి, మేజర్ న్యూస్:**
మంగళగిరి మండలంలోని కృష్ణాయపాలెంలో సోమవారం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రత్న కుమారి మాట్లాడుతూ చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల ప్రయోజనాలు, విని యోగంపై అవగాహన కల్పించారు.



ప్రతి రోజు తీసుకునే ఆహారం స్థానంలో పోషకాలు మెండుగా ఉండే చిరుధాన్యాలు తీసుకోవడం వలన విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజ లవణాలు లభిస్తాయన్నారు. దీంతో రక్తవృద్ధి ఎదుగుదల, రోగనిరోధక శక్తి పెరుగుదంతోపాటు జీవక్రియ మెరుగు పర్చడంతో శరీరం సమర్థవంతగా పనిచేస్తుందన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని, తద్వారా ఒబిసిటీ వచ్చే అవకాశం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయండి


## ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్

పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : సోమవారం రోజున వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర సచివాలయాల శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి ని కలిసి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందించిన ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (384/2022 ) రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్, ప్రధాన కార్యదర్శి శిష్ట నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి పార్షా మధు. గత 67 నెలల నుంచి అపరిష్కృతముగా ఉన్న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర, వివిధ విభాగాల సమస్యలు, విధానపరమైన, హేతుబద్ధీకరణ అంశాల సమస్యలు పరిష్కరించడం కొరకు సీనియర్ ఐఏఎస్ అధికారులతో ప్రత్యేక కమిటీ నియమించాలని వినతి పత్రం అందజేయడం జరిగినది. గత ఫిబ్రవరి నెలలోనే ప్రత్యేక కమిటీ నియమిస్తామని తెలిపినప్పటికీ, ఇప్పటివరకు ఆ కమిటీ పై స్పష్టత ఇవ్వలేదని గుర్తు చేస్తూ, త్వరితగతిన కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రి కి విజ్ఞప్తి చేయడం జరిగినది. ప్రస్తుతం రాష్ట్రంలోని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు అనేక సర్వేల విధులతో సతమతమవుతున్నారని, తీవ్ర పని ఒత్తిడి పెరిగిపోయిందని, సెలవుల్లో సైతం అధికారులు సెలవులు ఇవ్వకుండా మానసిక వేదనకు గురిచేస్తున్నారని, ఈ సర్వేలను ప్రైవేటు ఏజెన్సీ కు అప్పగించాలని మంత్రి కి విజ్ఞప్తి చేయడం జరిగినది. సచివాలయ వ్యవస్థ హేతుబద్దీకరణ చేసే ముందుగా, ఉద్యోగుల ప్రధాన సమస్యలు పరిష్కరించి, పదోన్నతులు కల్పించాలని కోరడం జరిగింది. మంత్రి స్పందిస్తూ, సచివాలయ ఉద్యోగుల పదోన్నతుల అంశంపై ఇప్పటికే ఇంటర్నల్ గా అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేశామని, త్వరలోనే గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తామని తెలిపారు.



# కోర్టు గడప తొక్కిన బంగారం వ్యాపారి

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**



పిడుగురాళ్లకి చెందిన బంగారం బిస్కెట్ల వ్యాపారి పెరుమాళ్ళ రాజేష్ గురజాల కోర్టులో ఐపీ పిటిషన్ దాఖలు పరిచారు. పిడుగురాళ్ల పట్టణంలో ని పలువురు వ్యాపారస్తుల నుండి డిపాజిట్ల రూపంలో కోట్లాది రూపాయలు తీసుకుని అధిక వడ్డీ ఇస్తానని ఆశపెట్టి తదుపరి అవాలా రూపంలో వ్యాపారంలో నష్టం వచ్చిందని, పిడుగురాళ్ల నుండి పరారై ఇటీవల గురజాల కోర్టులో ఐపీ నోటీస్ దాఖలు చేశారు. సుమారు 62 మంది నుండి కోట్లాది రూపాయలు తీసుకున్నట్లు నోటీసులో పేర్కొన్నారు. పెరుమాళ్ళ రాజేష్ పేరు మీద ఉన్న ఆస్తులను, అప్పులను తన వ్యాపార సంస్థ అయిన శివ ప్రియ ట్రేడర్స్ పిడుగురాళ్ల పేరున ఉన్న లావాదేవాలను కోర్టు ముందుకు తీసుకువెళ్లి 62 మంది డిపాజిటర్ల లిస్టు కూడా కోర్టులో సమర్పించారు. దీనితో బాధితులైన వ్యాపారులకు సోమవారం రోజున నోటీసులు అందాయి. ఇప్పటివరకు తమ డిపాజిట్లు వస్తాయన్న ఆశతో ఉన్న వ్యాపారులు లబోదిబోమంటున్నారు.

## ప్రతి కుటుంటానికి అండగా ఉంటాం

**- బాధితురాలికి ప్రమాద బీమాను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం, మేజర్ న్యూస్:**



ఆపదలో ఉన్న కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుం దని, కుటుంబంలో ఆత్మస్థైర్యం నింపేం దుకు ప్రమాద బీమా ఉపయోగపడు తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజి బాబు) అన్నారు. పట్టణానికి చెందిన గొల్ల కృష్ణంరాజు ఇటీవలే మరణిం చారు. ఆ కుటుంబానికి టీడీపీ ప్రమాద బీమా కింద రూ.5 లక్షలను బాధితు రాలు దుర్గకు అందించారు. బాధితులకు తెలుగుదేశం పార్టీ నుంచి ఇన్సూరెన్స్ డబ్బు తీసుకు రావడంలో కృషిచేసిన ఉప్పులూరి చంద్రశేఖర్ (రజక కార్పొరేషన్ డైరెక్టర్), జనసేన నాయకులు వబిలిశెట్టి రామకృష్ణ ఇరువురిని ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు.

## తహసిల్దార్ కార్యాలయంలో నేటి నుండి హెల్ప్ డెస్క్ ఏర్పాటు




పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ : పిడుగురాళ్ళ తహశీల్దార్ కార్యాలయం నందు సోమవారం మండలములోని వి ఆర్వోలతో తహశీల్దార్ మధుబాబు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూబాధితుల నుండి వచ్చే అర్జీలను, వాయిదాలు వేయకుండా అప్పటికప్పుడే పరిష్కరించాలని, పనిలో అలసత్వం వహించి బాధితులను ఇబ్బందులకు గురిచేసే విఆర్వోలకు షోకాజ్ నోటీసులు ఇస్తానని హెచ్చరించారు. తాసిల్దార్ కార్యాలయము నందు నేటి నుండి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి బాధితుల సమస్యలకు సంభందిత అధికారి అందుబాటులో ఉండి తక్షణం పరిష్కార దిశగాపనిచేయాలని సూచించారు.ఎటువంటి సమస్యలకైన కుంటిసాకులు చెబుతూ కాలయాపన చేసే అధికారి ఎవరైనా శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రస్తుతం వేసవికాలం దృష్ట్యా అర్జీదారులకు మంచినీటి సౌకర్యంకల్పించి చెట్లకింద,ఎండకు కూర్చోకుండా తగు జాగ్రత్తలు తీసుకొవాలని ఉద్యోగ బాధ్యతలను సక్రమంగానిర్వర్తించా లన్నారు. ఉదయమంతా గ్రామాలలో బాదితుల పనికోసం ఫీల్డ్ లో ఉన్నప్పటికీ సాయంత్రం నాలుగు గంటలకు ఖచ్చితంగా కార్యాలయంలో అందుబాటులో ఉండాలని తహశీల్దార్ మధుబాబు సూచించారు.

# ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు

**గుంటూరు మేజర్ న్యూస్:**

విద్యాహక్కు చట్టం 2009, సెక్షన్ 12 (1) సి ప్రకారం 2025-26 వచ్చే విద్యాసంవత్సరానికి గాను ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశానికై అర్హులైన వారు ఈ నెల 28.04.2025 నుంచి 15.05.2025 వరకు తమ వివరాలను విద్యాశాఖ వెబ్సైట్ https://cse.ap.gov.in నందు నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సి. వి రేణుక ప్రకటనలో తెలిపారు. ప్రతి ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో ప్రతి కూల పరిస్థితులను ఎదుర్కొంటున్న, బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాల్సి ఉంటుందన్నారు. ఐదేళ్లు వయసు నిండిన వారికి మాత్రమే 1వ తరగతిలో ప్రస్తుతం అడ్మిషన్లు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ సిలబస్ ఉన్న పాఠశాలల్లో ప్రవేశానికి 31.03.2025 నాటికీ, స్టేట్ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశానికి 01.06.2025 నాటికి ఐదేళ్లు నిండి ఉండాలన్నారు. ఆర్ఫన్, హెచ్ఐవి. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న వారికి ఐదు శాతం, ఎస్సీలకు పదిశాతం, ఎస్టీలకు నాలుగుశాతం, వెనుక బడిన సెక్షన్స్, ఇతరులకు ఆరు శాతం సీట్లు లభిస్తాయన్నారు. ఎంపిక రాష్ట్రస్థాయిలో ఉంటుందన్నారు. మే 16 నుంచి 20వ తేదీ వరకు గ్రామ సచివాలయం, వార్డు సచివాలయాల వద్ద ఉన్న డేటా తో పోల్చుకొని అడ్మిషన్లు ఇస్తారని తెలిపారు.ప్రస్తుతం చిరునామా ధృవీకరణ కోసం తల్లిదండ్రులు ఆధార్, రేషన్ కార్డు, ఓటరు కార్డు, భూమి హక్కుల పత్రం, ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ జాబ్ కార్డ్, పాస్పోర్ట్, విద్యుత్ బిల్లు, రెంటల్ అగ్రిమెంట్ కాపీ డ్రైవింగ్ లైసెన్సుతో పాటు జనన ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుకు సమర్పించాలన్నారు. సచివాలయాల డేటా ఆధారంగా మే 15 నుంచి 20వ తేదీ వరకు విద్యార్థులు ప్రవేశానికి అర్హతలు స్టేట్ ప్రాజెక్టు ఎస్పీడీ నిర్ణయిస్తార మన్నారు. లాటరీ ద్వారా మొదటి విడత ఫలితాలను మే 21 నుంచి 24 తేదీల మధ్య విడుదల చేస్తారనీ. సీట్లు పొందిన విద్యార్థుల ప్రవేశాల నిర్ధారణ జూన్ 2న ప్రకటించబడుతుంది. రెండో విడత ఫలితాలను జూన్ 6న విడుదల చేస్తారన్నారు. పూర్తి సమాచారం కోసం 18004258599 టోల్ ఫ్రీ నెంబరును సంప్రదించాలని సూచించారు.

## 75 నిరుపేద కటుంబాలకు తోపుడు బండ్లు పంపిణీ చేసిన మన్నవ..

### సీఎం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వితరణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రగతి వారధి, సంక్షేమ సారధి, ప్రజాసేవలో 75 ఏళ్ళ యువకుడు, దార్శనికుడు, నారా చంద్రబాబునాయుడుకి ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ తెలిపారు. అనంతరం మన్నవ మోహనకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా గతం లో పెద్దఎత్తున ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిన మన్నవ మోహన కృష్ణ. సీఎం చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని మరోసారి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని నిరుపేద కటుంబాలకు 75 తోపుడు బండ్లను పంపిణీ చేశారు. అనంతరం మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో సమసమాజ మానవత్వపు భావనలతో కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే అధినేత, తెలుగు వెలుగు నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజును పరస్కరించుకుని నిరు పేదలకు స్వయం ఉపాధి కల్పించే చిరు సాయం అందించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ తోపుడు బళ్ళ ద్వారా ఈ నిరుపేదలు కూరగాయలు విక్రయించడం, ఇస్త్రీ బండ్లు పెట్టుకోవటం, టిఫిన్ సెంటర్లు పెట్టుకోవటం, పండ్లు అమ్ముకోవటం మొదలగు చిరు వ్యాపారాలు పెట్టుకొని వాటి ద్వారా ఈ 75 పేద కుటుంబాలకు స్వయం ఉపాధి కల్పించి వాళ్లు తమ కాళ్ళ మీద తాము నిలబడటానికి నా వంతు చిన్న సాయం చెయ్యటం సంతృప్తిగా వుంది అని ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ తెలియచేసారు. కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యురాలు గల్లా మాధవి జోన్ 5 ఇంచార్జి కోవెలముడి రవీంద్ర పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న చంద్రబాబు నాయుడుకి దీర్ఘాయుష్షు, ఆరోగ్యకరమైన జీవితం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు.




## కొత్తరెడ్డిపాలెంలో ఘనంగా పౌష్టికాహార పక్వాడ్ నిర్వహణ




**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** పౌష్టికాహార పక్వాడ్ పక్షోత్సవాల్లో భాగంగా చేబ్రోలు మండలం కొత్త రెడ్డిపాలెం గ్రామం లోని కాంతయ్య గారి ఆశ్రమం వద్ద ఉన్న అంగన్వాడి కేంద్రంలో సోమవారం చేబ్రోలు సెక్టార్ లోని అంగన్వాడి కార్యకర్తలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు సెక్టార్ సూపర్వైజర్ యు పద్మజ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆమె ఆధ్వర్యంలో గర్భిణులకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రసాద కార్యక్రమం చక్కగా నిర్వహించారు. శ్రీమంతాల్లో భాగంగా గర్భిణీలకు చీరలు అందజేశారు. గర్భిణిగా. అంగన్వాడి కేంద్రంలో నమోదైనప్పటినుండి పిల్లలకు రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు వెయ్యి రోజుల్లో తీసుకోవాల్సిన పోషకాహారం, పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం, బాలింతలు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలతో కూడిన ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. ఎక్కువ పోషకాలు ఉండే చిరుధాన్యాలతో వంటలు ఎలా చేసుకోవాలో ప్రయోగాత్మకంగా గర్భిణీ, బాలింతలకు వివరించారు. చేబ్రోలు సెక్టార్ లోని అంగన్వాడి కార్యకర్తలు తక్కువ ఖర్చుతో తయారుచేసిన బలమైన పోషకాహారాలను సూపర్వైజర్ పద్మజ సమక్షంలో ప్రదర్శించి అవగాహన కల్పించారు. వేసవి కాలంలో గర్భిణీ, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పసిబిడ్డల పెరుగుదలకు ఎలాంటి పోషకాలు ఉన్న పదార్థాలు తీసుకోవాలో సూపర్వైజర్ యు పద్మజ అవగాహన కల్పించారు. తక్కువ బరువు ఉన్న చిన్నారులకు ఎలాంటి పోషకాలు అందజేస్తే బరువు పెరుగుతారో కూడా స్పష్టంగా చెప్పారు. ప్రతి గర్భిణీ, బాలింతలు విధిగా అంగన్వాడి కార్యకర్తలు చెప్పే సూచనలు పాటిస్తే ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు ఎలాంటి లోపాలు లేని బిడ్డలకు జన్మనివ్వచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా అన్ని పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు సెక్టార్ లో ఉన్న అంగన్వాడి కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు. ప్రతి కార్యకర్త తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే పదార్థాలను తయారుచేసుకువెళ్లి అక్కడ ప్రదర్శించి గర్భిణీ, బాలింతలకు అవగాహన కల్పించారు.

## శంకర్ విలాస్ ఆర్వోబీకి సహకరించండి : గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరులోని శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణానికి ఎటువంటి ఆటంకాలు ఎదురైనా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందడుగు వేస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణంలో భాగంగా దుకాణాలు కోల్పోతున్న వారికి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం గుంటూరు మునిసిపల్ కార్యాలయంలో చేపట్టారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, ఇన్చార్జి మేయర్ సజీల, కలెక్టర్ నాగలక్ష్మి, కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ 40 ఏళ్లుగా ఎవరూ చేయలేని ఒక గొప్ప యజ్ఞాన్ని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చేతల్లో చేసి చూపిస్తున్నారని తెలిపారు. కేవలం ఎనిమిది నెలల కాలంలోనే ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకున్నారని చెప్పారు. జనాభా పెరిగిన కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, దీని పరిష్కారానికి శంకర్ విలాస్ ఆర్వోబీ ప్రధానమని తెలిపారు. బ్రిడ్జి ప్లాన్ ప్రజావసరాల కోసమేనని చాలెంజ్ చేస్తున్నామని, ఎవరైనా కాదంటే తమకు వద్దకు రావచ్చని తెలిపారు. బాధితులందరికీ వారు అడిగిన రూపంలో నష్ట పరిహారం అందించేందుకు ముందుకొచ్చామని చెప్పారు. ఎంతో పారదర్శకంగా చేపట్టబోయే ప్రాజెక్టుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఫు… పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్: 9705554777



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్: 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్: 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్: 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్: 9030880455
జి.హిరన్మాయి (కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ సెల్: 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్: 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్: 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ సెల్: 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్: 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్: 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్: 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్: 9381968453
ఎస్.కె.రఫీ – చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి సెల్: 99493352147
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్: 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ సెల్: 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ సెల్: 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ సెల్: 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు సెల్: 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ సెల్: 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ సెల్: 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ సెల్: 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్: 9849134987
లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ సెల్: 800079075
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ సెల్: 80191 99991
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ సెల్: 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ సెల్: 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ సెల్: 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ సెల్: 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ సెల్: 6303775169
సి.హెచ్.ప్రసాద్ – గుంటూరు సిటీ రిపోర్టర్ సెల్: 8125309319
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్: 8125125239
జి.బాలాజీ – తాడికొండ రిపోర్టర్ సెల్: 9603424824
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్: 7075942600
తేళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్ సెల్: 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.